వేశ్యగా మారిన స్నేహితురాలిని చూసి ఆ ఇల్లాలికి కలిగిన కనువిప్పు?

# ఎవరు... వేశ్య

బిందూప్రియ
కథ

జూబ్లీ బస్టాండ్‌లో బస్ దిగి చుట్టూ పరికించాము. దూరంగా కనిపిస్తున్న ఆటోని పిలిచి అడ్రస్ చూపించి "వస్తావా" అన్నాము.

ఆ అడ్రస్ చూడగానే ఆటో డ్రైవర్ నా వంక వింతగా చూశాడు.

"ఏ రావా" అన్నాము అసహనంగా.

"కూర్చో" అంటూ ఆటో స్టార్ట్ చేశాడు.

ఏకవచన ప్రయోగానికి ఒళ్లు మండింది నాకు.

ఓ పెద్ద బంగళా ముందు ఆటో ఆపి 'దిగు' అన్నాడు.

ఆటో డ్రైవర్ మళ్లీ ఏకవచన ప్రయోగం చేయడంతో ఒళ్లుమండి "ముందు మర్యాదగా మాట్లాడడం నేర్చుకో" అన్నాము.

"మీలాంటి వాళ్లకు మర్యాదేంది" అంటూ ఆటో స్టార్ట్ చేసుకుని వెళ్లిపోయాడు.

"హాయ్ పద్మా" అన్న పిలుపుతో వెనుదిరిగి చూశాను.

'బొడ్డు క్రింద చీర, స్లీవ్‌లెస్ బ్లవుజ్, పాయింటెడ్ హీల్స్, కళ్లకి గాగుల్స్, బాబ్డ్ హెయిర్ యవ్వనం తాలూకు ఒంపులన్నీ ఆమెలో ఉన్నాయి. ఆమెను రాధగా గుర్తించడం కొంచెం కష్టమే అయ్యింది.

అయినా చిరిగిన బట్టలు వేసుకుని స్కూలుకు వచ్చే ఆ రాధ ఎక్కడ నిండా ఐశ్వర్యంతో తులతూగుతున్న ఈ రాధ ఎక్కడ.

నన్ను చూస్తే ఆశ్చర్యంగా వుంది కదూ



'నా మనసులోని మాటను గ్రహించినం దుకు సిగ్గుపడ్డాను'.

ఇంట్లోకి అడుగుపెడ్తూనే కళ్లు తిరిగినంత పనయ్యింది నాకు. కేవలం రాధ రూమ్‌లోనే సుమారుగా యాభై లక్షల వరకు ఖరీదు చేసే ఫర్నిచరుంది.

మాటల సందర్భంలోనైనా దానికింత ఐశ్వర్యము ఎలా వచ్చిందో చెప్తుందనుకున్నాను.

ఎక్కడా దాని ఐశ్వర్యం గూర్చి బయటపెట్ట లేదు.

ఇంతలో కాలింగ్‌బెల్ మ్రోగింది.

"ఇప్పుడే వస్తానంటూ వెళ్లింది రాధ.

'ఇప్పుడే వస్తానంటూ వెళ్లిన రాధ పావుగంటయినా రాకపోయేసరికి నేనే రాధ దగ్గరకు వెళ్లబోయాను'.

గుమ్మంలో నిల్చొని ఎవరితోనో మాట్లా డుతుంది. దేని గురించో గానీ అతణ్ణి అభ్యర్థిస్తోంది.

"ప్లీజ్ ఈ రోజు నా ఫ్రెండొచ్చింది. దాని ముందు నా పరువు పోతుంది. ఈ రోజుకు వెళ్లిపో" అంటూ చేతులు జోడించి ంది.

"ఆ క్రొత్త పిట్టను గూడా లైనులోకి దింపలేక పోయావా" అంటూ కన్నుగీటా డు.

రాధ పట్ల ఉక్రోషం. కోపం వచ్చింది నాకు. రాధ జీవిస్తున్న విధానంపై రోత పుట్టింది.

రాధ దగ్గరకు గబగబా వెళ్లి ఛీ.. నీకు సిగ్గులేదూ. నిన్ను చూడాలని నీ అడ్రస్ ఎంతో కష్టపడి సంపాదించావే. ఛీ.. ఛీ.. నీవిలాంటి దానివని తెలిస్తే అసలు ఈ ఛాయలక్కూడా వచ్చుండేదాన్ని కాదు.

"గుడ్ బై" అంటూ వెళ్లిపోతున్న నన్ను పట్టుకుని ప్రాధేయపడ్తూ దాని రూములోకి లాక్కుపోయింది.

"నన్నాదులు! నన్ను కూడా ఈ రొంపి లోకి లాగుదామనుకుంటున్నావా" అన్నాను ఉద్రేకంతో ఊగిపోతూ...

"నో.. నిన్ని వూబిలోకి లాగుతానని ఎలా అనుకున్నావు పద్మా"—

"నీకు తెల్సుగా! పిన్ని వల్ల నేను ఎన్ని కష్టాలు అనుభవించానో. ఓ రోజు కూరగా యలు తీసుకురావడానికి వెళ్లి ఇంటికి ఆలస్య ంగా తిరిగి వచ్చాను. అప్పుడు గుర్తొచ్చింది. పిన్ని త్వరగా తీసుకు రమ్మన్న సంగతి".

"ఇంటికి ఆలస్యంగా వచ్చానని పిన్ని చేతికందిన వస్తువులతో నన్ను చచ్చేట్టు కొట్టింది.

"నేనేదో వ్యవహారం సాగిస్తున్నానని విం దమోపి నన్నా రాత్రే ఇంట్లోంచి తరిమేసిం ది. ఎక్కడికని వెళ్లను. ఏడ్చాను... ఆలస్యం గా రానని క్షమాపణ చెప్పుకున్నాను. కానీ పిన్నికి జాలి కలగలేదు.

"నేను ఆమె కన్నకూతుర్ని కాదుగా పద్మా" అదే తన కన్నకూతురైతే ఇలాగే గెంటేదా"!

"చాలా రాత్రయ్యింది. ఇక పిన్ని తలుపు లు తియ్యదని నిర్ధారణ చేసుకుని చచ్చిపోవడా నికి వెళ్లాను. చెరువు గట్టుకేసి వెళ్తున్న నన్ను ఓ స్త్రీ వచ్చి అడ్డుకుంది. నా కథంతా విని ఎంతో జాలిపడింది.

"జాల పడలేదు. జాలి పడ్డట్లు నటించి ంది పద్మా! తనకు పిల్లల్లేరని చెప్పింది. నన్ను స్వంత బిడ్డలా చూసుకుంటానని ప్రమాణ ం చేసింది."

"అదంతా కట్టుకథని తెలియని నేను— అమాయకంగా ఆమెతో వెళ్లిపోయాను. తర్వాత తెలిసింది. ఆమె నన్ను ఓ బ్రోతల్ హౌస్‌కి చేర్చిందని" ఇప్పుడు చెప్పు పద్మా..

"బతుకు తెరువు కోసం నేను చేస్తున్న ఈ పాడు పనికి నేనెంత వరకు కారకు

రాలిపో'' అంటూ వెక్కి వెక్కి ఏడవసాగింది

"రాధా! నన్ను క్షమించు"... అని మాత్రమే అనగలిగాను.

'రాధ జీవితం చూసిన తర్వాత నా మనస్సంతా వికలమైంది. ఇక అక్కడ ఒక్క క్షణం కూడా వుండలేక ఆమె దగ్గర సెలవు తీసుకుని మేరీ దగ్గరకు వెళ్లాను.

"ఏమిటే పద్మా! నేనిప్పుడా గుర్తుకు రావడం" అంటూ ఆనందంతో నన్ను కౌగిలించుకున్నంత పని చేసింది మేరీ.

ఇంతలో ఒకతను 'మేరీ డార్లింగ్' అంటూ లోపల్నుండొచ్చి ఆమెను గట్టిగా వాటేసుకున్నాడు.

'బాయ్ ఫ్రెండంటూ పరిచయం చేసింది మేరీ'.

"హల్లో" అంటూ షేక్ హ్యాండ్ ఇవ్వబోయాడు.

"నమస్తే" అన్నాను.

'నాకెందుకో అతని చూపులు......

అతని వాలకం నచ్చలేదు. మేరీ సిగరెట్టు తీసి కాలుస్తుంటే ఆశ్చర్యపోయాను.

"మేరీ! నీవు సిగరెట్టు కాలుస్తావా"! ఆశ్చర్యంగా అడిగాను.

"ఏ.. తప్పా" అంది.

మేరీ ప్రశ్నకు సమాధానమివ్వకుండా "మీ అమ్మా.. నాన్న ఇంట్లో లేరా" అన్నాను.

"షాపింగ్ కెళ్లారు. వాళ్లు ఇంట్లో లేరు కాబట్టే ఇంత ఫ్రీ" అంది.

"హల్లో మేరీ డార్లింగ్" అంటూ మరో ముగ్గురు మగాళ్లొ వచ్చారు.

వాళ్లందర్నీ కూడా బాయ్ ఫ్రెండ్సంటూ పరిచయం చేసింది. నాకెందుకో వాళ్ల వాతావరణం నచ్చలేదు.

ఎంతసేపూ వాళ్లంతా దీన్ని తినేసేలా చూడ్డం... ఇది అందీ అందకుండా వాళ్లందర్నీ వూరించడం! ఆ మగాళ్లందర్నీ దీని వొంపు సొంపులతో— మత్తయిన చూపులతో చిత్తు చేయడం నాకైతే అసహ్యం కల్గింది.

కొండకచో నా కథలు అచ్చు అయినందున నేను కథలు రాయగలనన్న ధీమా నాకుండేది. అందుకే నేను ఇట్స్వాలో చేరలేదు.

కానీ నా కథలు పత్రికలకు పంపిస్తే గోడకు కొట్టిన బంతిలా తిరిగొస్తుంటే చాలా బాధపడ్డాను.

కథ తెలుసు, కానీ కథను కాగితం మీద ఎలా పెట్టాలో తెలియదన్న విషయం ఇట్స్వాలో చేరిన తర్వాతే తెలిసింది. డైరెక్టర్ గారిచ్చిన మొదటి లెసన్ ద్వారానే ఎంతో తెలుసుకున్నాను.

నూతన రైటర్స్‌కు ఇట్స్వా కల్పతరువులాంటిదని ఘంటాపథంగా చెప్పవచ్చును.

— బిందు ప్రియ

మేరీ దగ్గర ఎక్కువ సేపు ఉండ బుద్దేయలేదు. అర్జంటు పనుందంటూ మేరీ దగ్గర్నుండి బయటపడ్డాను.

నా చిన్ననాటి మరో స్నేహితురాలు మహాలక్ష్మి దగ్గరకు వెళ్లాను.

మహాలక్ష్మి వాళ్లు బ్రాహ్మణులు. ఛాందసులు. దానిని స్కూల్ ఫైనల్ వరకే చదివించి ఆడపిల్లకు చదువెందుకునే అంటూ ఇంట్లో కూర్చో పెట్టారు.

"మహాలక్ష్మి వుందాండీ" అడిగాను ఎదురొచ్చిన వాళ్ల వదినగారిని.

"మేడపైన వుంది వెళ్లమ్మా" అంది.

మహాలక్ష్మిని చాలా రోజుల తర్వాత కలుసుకోబోతున్నానన్న ఆనందంతో గబగబా రెండేసి మెట్లెక్కి పైకెళ్లాను. అక్కడి దృశ్యం చూసి స్థాణువయ్యాను.

అది వెల్లకితలా పడుకుని చిరంజీవి ఫోటోకు ఒకటే ముద్దులు పెడుతుంది. వెంకటేష్ ఫోటోను గుండెలకు అదముకుని ఒకటే నిట్టూరుపులు.

మరో ఫోటోను దిండు మీదుంచి ఆ ఫోటో మీదుగా ఇటు నుండి అటు... అటు నుండి ఇటు దొర్లుతూ తన్మయత్వం పొందుతుంది.

రాధా, మేరీ, మహాలక్ష్మిలను చూసిన తరువాత నాలో ఓ ప్రశ్న తలెత్తింది.

సవతల్లి నిరాదరణకు గురై, రోడ్డున పడి వొళ్లమ్ముకుని బ్రతుకుతున్న రాధ వేశ్యనా..?

లేక— తన అంగాంగాలను ప్రదర్శిస్తూ మగాళ్లను రెచ్చగొడ్తున్న కామినీ పిశాచి— పదిమంది మగాళ్ల హృదయాల్లో దూరి వాళ్లను గిలిగింతలు పెడుతున్న మేరీ— వేశ్యనా—?

వయసు ముదిరినా— పెళ్లి కాకపోవడంతో పదిమంది మగాళ్లను తన హృదయంలో దూర్చుకుని రతి జరుపుతున్న మహాలక్ష్మి వేశ్యనా...?

మరి— పెళ్లయినా— మనసు పడ్డవాడ్ని మరువలేక— పుట్టిల్లూ, ఫ్రెండ్సిళ్లూ అంటూ వూర్లంబడి తిరుగుతూ భర్తకు దూరంగా వుండటానికి ప్రయత్నిస్తూ మనసులోని వాడితో మానసికంగా క్రీడిస్తున్న నేను కాదు గదా వేశ్యని..???

ఆ వొక్కమాటే— నాలో కనువిప్పుకి ప్రేరణ అయింది.

నా నీడే నాలో వున్న లోపాల్ని— వేలెత్తి చూపుతూ— పరిహసిస్తున్నట్లుంది.

నన్ను అమితంగా ఆరాధిస్తున్న భర్త మదిలో మెదలగానే— మనసులోని రూపాన్ని చెరిపేసి— మనువాడిన నా నాధుని చెంతకు వాలాలనే కాంక్షతో బయలు దేరాను— బస్టాండ్ కేసి.

★

